ప్రజాశక్తి

బుధవారం 3 జూలై 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

స్విప్నిల్ దినకర్ శ్రీకాకుళం కలెక్టర్‌గా నియామకం

వివిఎంసి కమిషనర్‌గా రెండున్నరేళ్లపాటు సేవలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్విప్నిల్ దినకర్ పుడ్కర్ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఆయనకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఏప్రిల్ ఆరో తేదీన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన రెండున్నరేళ్లపాటు పనిచేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేశారు. వివిఎంసి కమిషనర్‌గా రాకముందు కాకినాడ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేశారు. స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, విజయవాడ నుంచి గన్నవరం వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు, వాంబేకాలనీలో ట్రిబుల్ ఆర్ నాలెడ్జి పార్కు నిర్మాణం, కాల్వ గట్ల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కృష్ణానది రిటెనింగ్ వాల్ వెంబడి సుందరీకరణ... ఇలా పలు ప్రాజెక్టులను చేపట్టి పూర్తిచేశారు. అటు పాలకవర్గం, ఇటు ప్రతిపక్షాలను సమన్వయం చేసుకుంటూ నగరపాలక సంస్థలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశారు.

కంభంపాడులో ఉద్రిక్తత

పోలీసులకు, ఎంఎల్ఎ, టిడిపి, జనసేన కార్యకర్తలకు మధ్య తోపులాట జరుగుతున్న దృశ్యం

- వైసిపి నేత భవనం కూల్చివేతకు యత్నం
- ఎంఎల్ఎ కొలికపూడితో సహా భారీగా వచ్చిన కూటమి శ్రేణులు
- పోలీసులకు, శ్రేణులకు మధ్య తోపులాట
- పోలీసు బందోబస్తు ఏర్పాటు
- 144 సెక్షన్ విధింపు

వైసిపి నేత భవనాన్ని జెసిబి తో కూల్చి వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఇబ్రహీంపట్నం-జగదల్పూర్ జాతీయ రహదారి పక్కన ఎ.కొండూరు మండలం కంభంపాడు మెయిన్ సెంటర్లో వైసిపి నేత కాలసాని చెన్నారావు (రాడ్) అక్రమంగా మూడంతస్తుల భవనం నిర్మించారంటూ మంగళవారం తిరువూరు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు తమ కార్యకర్తలతో కలిసి జెసిబి సాయంతో దానిని కూల్చేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎంఎల్ఎ కొలికపూడి ఒకరోజు ముందుగానే కంభంపాడులో అక్రమ కట్టడాల కూల్చివేత అంశాన్ని సోషల్ మీడియాలో పెట్టడంతో తిరువూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వందలాది మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉదయానికల్లా ఆ గ్రామం సెంటరుకు చేరుకున్నారు. ఈవిషయాన్ని ముందుగా తెలుసుకున్న ఎసిపి, తిరువూరు, మైలవరం సర్కిళ్ల పరిధిలోని సిఐలు, ఎస్ఐలు తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడికి చేరుకున్న ఎంఎల్ఎకు టిడిపి, జనసేన నాయకులు కొలికపూడి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ చెన్నారావు భవనం కూల్చివేతకు ప్రయత్నించారు. దీంతో చెన్నారావు సతీమణి, ఎ.కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి భవనంలోనే ఉండి కూల్చివేతను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయినా టిడిపి, జనసేన శ్రేణులు భవనంలోకి ఒక్కసారిగా దూసుకెళ్లడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ లాఠీలకు పని చెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎంఎల్ఎ, టిడిపి, జనసేన శ్రేణులకూ, పోలీసులకూ మధ్య తోపులాట జరిగింది. అయినా ఎంఎల్ఎ జెసిబి సాయంతో ఆ భవనం అర్రిని, భవనం పక్కనే వెనక ఉన్న బోరును తొలగించారు. సంఘటనా స్థలానికి మైలవరం ఎసిపి ఎస్.మురళీమోహన్, తహశీల్దారు రియాజ్ హుస్సేన్ అక్కడికి చేరుకున్నారు. భవనాన్ని తమ అధీనంలోకి తీసుకొని రికార్డులు పరిశీలించి విచారణ చేపడతామని, అప్పటివరకు భవనంలోకి ఎవరూ రాకూడదని ఎంఎల్ఎకు సర్దిచెప్పారు. దీంతో ఎంఎల్ఎ అక్కడనుండి వెళ్లిపోయారు. ఎంఎల్ఎ, (మిగతా 2లో)

వైసిపి నేతపై దాడి

ఆస్పత్రిలో పరామర్శించిన మాజీ మంత్రి వెలంపల్లి, వైసిపి పశ్చిమ ఇన్చార్జి ఆసిఫ్

గాయపడిన దుర్గారావు

ప్రజాశక్తి- భవానీపురం : విజయవాడ 44వ డివిజన్ విద్యాధరపురం చెరువు సెంటర్ వద్ద గల వైసిపి జెండా దిమ్మను, అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ధ్వంసం చేస్తున్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులను ప్రశ్నించిన ఆ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి భర్త, వైసిపి నాయకులు మైలవరపు దుర్గారావుపై (మిగతా 2లో)



రెడ్డిగూడెం ఇండేన్ గ్యాస్ కంపెనీ వద్ద పడిగాపులు పడుతున్న వినియోగదారులు

ఇండేన్ గ్యాస్ వసూళ్లు

- సురక్ష ట్యూబ్, ఉచిత గ్యాస్ కోసం ఇకెవైసి అని ప్రచారం
- పడిగాపులు పడుతున్న వినియోగదారులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రంలోని ఇండేన్ గ్యాస్ వినియోగదారులు ఇకెవైసి చేయించుకునే క్రమంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చేసిన వాగ్దానం అమలు, ఆ పథకం విధి విధానాలు రాకముందే దీనికోసమే ఇకెవైసి అంటూ ఇండేన్ గ్యాస్ డీలర్ తమను అవస్థలపాలు చేస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డిగూడెంలోని ఇండేన్ గ్యాస్ డీలర్ కలెక్షన్ తీసుకుని ఐదేళ్లు దాటిన ప్రతి వినియోగదారుడూ ఇకెవైసి చేసుకోవాలని, సురక్ష పైపును తప్పకుండా కొనుగోలు చేయాలని వినియోగదారుల వద్ద నుంచి రూ.200 వసూలు చేస్తున్నారు. దీనిని ప్రశ్నించిన తమను డీలర్ విజయ కుమార్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు అవమానకరంగా, అసభ్యంగా మాట్లాడుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. డబ్బులు వసూలు చేస్తూ కూడా కొందరికి సురక్ష ట్యూబ్ ఇవ్వడం లేదని చెబుతున్నారు.

వినియోగదారుల అవస్థలు

మండలంలో ఉన్న ఇండేన్ గ్యాస్ వినియోగదారులంతా ఇతర గ్రామాల నుంచి కూడా ఇకెవైసి చేయించుకునేందుకు ఒకేసారి రావడంతో గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. అక్కడ ఎలాంటి నీడ లేకపోవడంతో ఎండకు, దాహార్తికి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇకెవైసికి, ఉచిత గ్యాస్‌కు సంబంధంలేదు

తహశీల్దారు ఝాన్సీ లక్ష్మి కుమారి

ప్రభుత్వం అందిస్తామని చెప్పిన ఉచిత గ్యాస్ సిలిండర్లకు, ప్రస్తుతం రెడ్డిగూడెంలో ఇండేన్ గ్యాస్ డీలర్ చేసే ఇకెవైసికి సంబంధం లేదని రెడ్డిగూడెం తహశీల్దారు ఝాన్సీ లక్ష్మి కుమారి తెలిపారు. ఉచిత గ్యాస్‌కు సంబంధించిన విధి విధానాలు ఇంకా రాలేదన్నారు. వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు.

గన్నవరం విమానాశ్రయంలో కార్గో సేవలు పున: ప్రారంభం

వార్త మెయిన్‌లో

కొత్తగా 10 అతిసార కేసులు నమోదు

వీరిలో 8 మంది పిల్లలు, బాలబాలికలే

వార్త మెయిన్‌లో

విలువలతో కూడిన విద్యతోనే సమగ్రాభివృద్ధి : కలెక్టర్

వార్త 2లో

హెచ్‌పిసి కాంట్రాక్టు వర్కర్లకు వేతన అగ్రిమెంట్ చేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి ఇండస్ట్రియల్ సెక్టార్లో హెచ్‌పిసి ఆయిల్ టెర్మినల్ కాంట్రాక్టు వర్కర్లకు యాజమాన్యం వేతన ఒప్పందం చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కొండపల్లిలోని హెచ్‌పిసి కంపెనీ వద్ద కాంట్రాక్టు వర్కర్లు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్లకు రూట్ సమస్యను పరిష్కరించాలని, హెచ్‌పి గ్యాస్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు మహేష్ మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధానంలో భాగంగా లేబర్ కోడ్లను, విద్యుత్, స్టీల్, కోల్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందన్నారు. మరోపక్క సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకపోవటంతో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల సాధనకు ఈనెల 10న జరిగే డిమాండ్స్ డేలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ధర్నాలో ఎన్.సిహెచ్.శ్రీనివాస్, మహేష్ తదితరులు

తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుశీలరావు

ప్రజాశక్తి - తిరువూరు : 2024- 25 విద్యా సంవత్సరానికి తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుశీలరావు తెలిపారు. బిఏ, బీకాం, బీఎస్సీలలో సింగిల్ మేజర్ ప్రోగ్రామ్లలో ఏదైనా ఒకదానిని ఎంచుకొని ఆన్లైన్ విధానం ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో కెమిస్ట్రీ సింగిల్ మేజర్‌గా కొత్త కోర్సు ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సింగిల్ మేజర్ కింద బిఏ హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ జువాలజీ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ కెమిస్ట్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మైనర్ కోర్సుల కింద ఎకనామిక్స్, కామర్స్, బోటనీ, మ్యాథమెటిక్స్, జువాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. పూర్తి వివరాల కోసం కళాశాలలోని కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

విలువలతో కూడిన విద్యతోనే సమగ్రాభివద్ధి

కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : వసతి గహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందేలా చూడటంతో పాటు భవిష్యత్తులో ఉన్నత కెరీర్‌ను సొంతం చేసుకునే దిశగా వారిని నడిపించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఇందుకు షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సృజన.. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో బీసీ, ఎస్‌సీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఈ శాఖల కార్యకలాపాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గహాల్లో పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరిగేలా చూసి.. నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తు జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదం చేసే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.కిరణ్మయి, సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత, మైనారిటీ సంక్షేమ అధికారి షంషున్నీసా బేగం, బీసీ కార్పొరేషన్ ఈడీ కె.శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష

జిల్లా కలెక్టర్ సృజన... జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలపైనా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలు పురోగతిపై చర్చించారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలందించాలన్నారు. గర్భిణీలకు సంబంధించి మొదటి త్రైమాసికంలో 100 శాతం నమోదు తప్పనిసరని.. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు కాన్పులు జరిగేలా ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఆరోగ్య కేంద్రం పనిచేయాలన్నారు. జిల్లాలో మాతా, శిశు మరణాల నివారణకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కషిచేయాలని కలెక్టర్ సజన ఆదేశించారు. డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. జె.సుమన్, డీఎల్‌ఏటీవో డా. జె.ఉషారాణి, డీఐవో డా. అమృత పాల్గొన్నారు.

క్యాటిల్ డ్రైవ్

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి.సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యాన క్యాటిల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. పలు వీధులలో రోడ్లపై సంచరిస్తున్న పశువులను సిబ్బంది ద్వారా ఎక్సెల్ ప్లాంట్‌లోని క్యాటిల్ షెడ్ (బందుల దొడ్డి)నకు తరలించామని ఆయన తెలిపారు. ఆయా పశువుల యజమానులు వీఎంసి వారికి తగిన ఆధారాలను చూపి, అపరాధ రుసుం చెల్లించి, అఫిడవిట్ సమర్పించి పశువులను తీసుకుని తమ తమ స్వస్థలాల్లో ఉంచుకోవాలని కోరారు. గడువులోపు తీసుకెళ్లకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పాటుతో ఆర్థికంగా బలోపేతం

ప్రజాశక్తి - విజయవాడ : ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటుచేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సహకార శిక్షణ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ యం. రామ్మోహన్‌రావు అన్నారు. మత్స్యకార సంఘాల బలోపేతంపై మంగళవారం గవర్నర్ పేటలోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆ శాఖ జిల్లా అధికారి వి.పెద్దిబాబు, సి.యన్ చక్రాణి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

కంభంపాడులో ఉద్రిక్తత

తహశీల్దారు, ఎంపిడిఒలకు భవనం సరిహద్దుదారులైన మిట్టపల్లి నరసింహారావు, నాగు బండి సత్యనారాయణ, మహిళ తాహెరున్నీసా తమకు ఫిర్యాదు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం భవనం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో 144 సెక్షన్ విధించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి, తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి వాసం మునియ్య, జనసేన తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వనపర్ల డేవిడ్ రాజు, మాజీ ఎంపిటిసి చిట్టిపోతుల మురళీకష్ణ, భీమాల నాగేశ్వరరావు, టిడిపి గంపలగూడెం మండల అధ్యక్షుడు వీరారెడ్డి పాల్గొన్నారు.

కారుపైకెక్కిన ఎంఎల్ఎ కొలికపూడి

భవనం వద్ద పోలీసు బందోబస్తు

వైసిపి నేతపై దాడి

మంగళవారం సాయంత్రం దాడి జరిగింది. ఈ దాడిలో దుర్గారావు తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయనను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దుర్గారావుని మాజీ మంత్రి, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ ఆసీఫ్, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత డాక్టర్‌తో మాట్లాడి తగిన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోలేవన్నారు. ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడిన వారిని పార్టీలకతీతంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడులకు తాము భయపడబోమని చెప్పారు. దుర్గారావు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. 44వ డివిజన్ కార్పొరేటర్, దుర్గారావు సతీమణి మైలవరపు రత్నకుమారి తన భర్త దుర్గారావుపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

దుర్గారావును పరామర్శిస్తున్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : విజయవాడ

I.A. No. 1196/2018 in O.S. No. 203/2018

Between :

N.V.Kiran .... Petitioner

and

Patibandla Aravind .... Respondent

To,

Respondent :

పాటిబండ్ల అరవింద్, S/o వెంకట మల్లేశ్వరరావు, R/o D.No. 54-14/8-22, అనూష భవన్, Flat No. SF2, భారతినగర్, విజయవాడ.

పై నెంబరు పిటీషన్‌లో ప్రోనోటు బాకీ రికవరీ నిమిత్తం సదరు షెడ్యూల్ ప్రోపర్టీ అటాచ్‌మెంట్ కొరకు పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు అటాచ్‌మెంట్ ఇచ్చియున్నారు. అందు నిమిత్తం మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు అందజేయు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది. 11-7-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ది. 11-7-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరుగాని, లేక మీ తరపున లాయరుగారి ద్వారా గానీ పైన తెలిపిన కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(బై ఆర్డర్)

కొండపల్లి రవికుమార్,
పిటీషనరు తరపు న్యాయవాది,
విజయవాడ.

IN THE COURT OF THE VIITH ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
A.S. No. 109/2018

Between :
1) Tirumala Rani
2) Tirumala Naresh .... Appleantes
Vs
Avula Venkateswara Rao & 7 others .... Respondents

To,
Avula Reshma Sri D/o Prasad (Late) Hindu, aged about 18 years, Resident of Door No. 61-3/2-5/6, Uddagiri Gangaiah Street, Balaji Nagar, Krishna Lanka, Vijayawada - 520013.

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం 11-7-2024న వాయిదా వున్నది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు ప్రతివాది అయిన మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ సదరు పై కోర్టు ఎదుట హాజరయి మీకు గల అభ్యంతరములు తెలియజేయగలరు. లేనియెడల పరోక్షంగా తీర్మానం జరుగునని తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది :ది.11-7-2024

కె.అన్నారావు,
వాది తరపు న్యాయవాది,
డోర్ నెం. 26-26-16, ఎస్.ఆర్.పి. రోడ్డు,
గాంధీనగర్, విజయవాడ-3.
ఫోన్ : 8978256124, 94408 49124, 0866-2577124.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.A. NO. 249/2022 IN E.P. NO. 215/2014 IN O.S. NO. 24/2003

Between :
Seeram Prasada Rao (died) & Others .... Decree Holders
And
Tangirala Ramaiah .... Judgment Debtor

To,
JDR : Tangirala Ramaiah S/o Kondaiah, Hindu, aged about 62 years, Retd VMC Employee, Vijayawada Municipal Corporation, Vijayawada.

Please take notice that the above suit is postged to 23-7-2024 for your appearance and so that all of you are noticed to appear before the court on that day at 10-30 AM. Else the petition will be decided in your absence.

Court Adjournment date : 23-7-2024
Vijayawada
Dt. 1-7-2024

Bevara Atchuteswar,
Gundu Gangadhar,
Advocate for Plaintiff.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.1006/2006

Between:
M/s. A.P.S.R.T.C.
Rep. by its Law officer,
Visakhapatnam . . . Petitioner
And:
Sri Potharalanka Purushotham Kumar & others ...Respondents

NOTICE

To,
R-1: Sri Potharalanka Purushotham Kumar, S/o. Kalidas, Hindu, aged 50 years, R/at D.No. 3-1-30, Ramarajya Nagar, Vidhyadharapuram, Vijayawada (Urban) Krishna- 520012.
R-2: Miss.Nadakuditi Malleswari, C/o. Sri Govindarajulu, Hindu, age not known but major, R/at D.No. 41-30/4-11, Bapanaiah Nagar, Krishna Lanka, Vijayawada-13

Please take notice that the above MOP is filed by above petition is filed by the petitioner seeking compensation against the respondents and other reliefs from you and the same is posted to **18-07-2024** for your appearance on which date, you are required to appear before the above Hon'ble Court either in person or through your Advocate at **10:30 A.M.,** failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

(By Order of the Hon'ble Court)
AJJARAPU SRINIVAS,
Advocate
29-2-39, Near District Court,
Visakhapatnam.

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ VIIth Addl. District Judge Court వారి దివ్య సముఖమునకు
A.S. No. 170/2023 in I.A. No. 1308/2023

Between :
Parvathaneni Bala Krishna Rao S/o Tataiah, D.No. 4-4-143/4/d, Athapur, Tejaswi Nagar, Ranga Reddy District, Telangana. .... Petitioner / Appellant
And
Movva Deepthi W/o Rajesh, Plot No. 43, NSR Nagar, Patamata, Vijayawada, NTR District. ..... Respondent

పై దావాలో రెస్పాండెంటు తమ కోర్టునకు హాజరు అగుటకు గాను ది. 10-7-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరయి తమ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేని యెడల తమ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

వాయిదాతేది: 10-7-2024
విజయవాడ. **ఇట్లు**
ది.28-6-2024

U.Prakasam,
P.Madhavi,
Advocate for Appellant,
Vijayawada.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
E.P. No. 308/2022 in A.C.P. No. 41/2014

Between :
Shriram Chits Pvt. Ltd., Ibrahimpatnam Branch .... DHR
Vs
Buram Krishna & Others .... JDR

To,
JDR No.2 : Meddi Chandra Rao S/o David, Hindu, aged about 44 years, Designation : WIM 3, South Central Railway, R/o H.No. 88A, Rly Qtrs. Penumaka Village, Tadepalli (M), Guntur District.
JDR No.3 : Syed Abdul Razak, S/o Raheman, Muslim, aged about 44 years, Designation : S.P.P. Man, in Enginer Dept. SCR, Vijayawada, R/o Q.No. 621P, Rail way Qtrs, Wynchipet, Vijayawada, NTR Dist.
JDR No.4: Panthlu Srinivas, S/o Narasinga Rao, Hindu aged about 51 years, Designation : Sr. SHRF, Acct. Dept. SCR, Vijayawada, R/o D.No. 145F, Railway Colony, Vijayawada.

పై నెంబరు ఇ.పి.లో డిహెచ్ఆర్ కంపెనీ వారు జెడిఆర్ 2 to 4 పై డిక్రీ బాకీని ఖర్చులతో రాబట్టుకొనుటకు U/or Rule 21 R22 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై ఇ.పి.లో 2 to 4 జెడిఆర్‌కు Rule 21 R 22 CPC ప్రకారం నోటీసులు నిమిత్తం ది. 25-7-2024 శ్రీ కోర్టువారు వాయిదాగా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు 2 to 4 జెడిఆర్‌పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 25-7-2024

వేమూరి రవిశంకర్,
అడ్వకేట్, విజయవాడ-2.

సర్టిఫికెట్ పోయినది

ఉయ్యూరు మండలం ఉయ్యూరు గ్రామ కాపురస్తురాలు మట్టా కళ్యాణి వైఫ్ ఆఫ్ ఉయ్యూరు గణేష్ అను నా యొక్క పదవ తరగతి (రోల్ నెం. 0256365) మార్కుల సర్టిఫికెట్ పోయినది. జిరాక్స్ నిమిత్తం నేను, నా భర్త కలిసి మోటారు సైకిల్ పై ది.19-06-2024 వ తేదీన జిరాక్స్ సెంటర్ కు వెళ్ళుచుండగా, మార్గమధ్యమంలో జారిపడి పోయినది. మార్గమధ్యములో ఎంత వెదకినను కనబడలేదు. ఎవరికైనా దొరికిన యెడల దిగువ చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
మట్టా కళ్యాణి
ఫోన్ :9515713884

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : విజయవాడ
O.S. No. 203/2018

బిట్వీన్:
ఎన్.వెంకట కిరణ్ .....వాది
మరియు
పాటిబండ్ల అరవింద్ .... ప్రతివాది

To,
ప్రతివాది :పాటిబండ్ల అరవింద్, S/o వెంకట పిచ్చేశ్వరరావు, R/o D.No. 54-14/8-22, అనూష భవన్, Flat No. SF2, భారతినగర్, విజయవాడ.

పై నెంబరు దావాలో ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీపై దావా దాఖలు చేసి ఎన్నిసార్లు కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు అందజేయు నిమిత్తం పేపరు పబ్లికేషన్ కొరకు శ్రీ కోర్టువారు ఆర్డరు వేసియున్నారు. కావున ది. 11-7-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పైన తెలిపిన కోర్టుకు హాజరు పడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(బై ఆర్డర్)

కొండపల్లి రవికుమార్,
పిటీషనరు తరపు న్యాయవాది,
విజయవాడ.

ముమ్మరంగా వ్యవసాయ పనులు

బోర్ల కింద వరి నాట్లు వేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-గన్నవరం: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని రైతులు వ్యవసాయ పనులు ఆరంభించారు. నారు మడులు పోయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భూములు దున్నే పనిలో మరికొందరున్నారు. ట్రాక్టర్లతో పనులు చేయించుకోలేని పేద రైతులు ఏడ్లతో దున్నుకుంటున్నారు. రెండు మీటర్ల నుండి నాలుగు మీటర్ల వరకు వర్షం పడిందని చెబుతున్నారు. దీంతో భూమి తడిసి ము ద్దయ్యింది. ఎకరానికి రూ.600 చెల్లించి ట్రాక్టర్తో దుక్కులు చేయిస్తున్నారు. పెట్రోల్ రేట్లు పెర గడంతో రేట్లు పెంచామని ట్రాక్టర్ యజమానులు తెలిపారు. వరి విత్తనాలు నార్లు పోయడానికి సిద్ధంగా ఉంచారు. ఎంటియు 1061, బిపిటి 5204 వరి వంగడాలు మార్కెట్లో ఏదొక రేటు కు కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ విత్తనాలు అందుబాటులో ఉంచలేదు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 17 వేల హెక్టార్లలో వరి సాగవుతోంది. ఏలూరు కాలువ కింద ఏదు పంచాయతీలోనూ, మెట్టగ్రామాల్లోని చెరువులు నిండితే వరి వేస్తారు. కొండపావులూరు, గోపవ రపుగూడెం, పురుషోత్తపట్నం, చిన ఆవుటపల్లి గ్రామాల్లో మెట్ట పైర్లువేస్తున్నారు. విద్యుత్ మోటార్ల కింద నార్లు పోయడం జరిగింది. ఏలూరు కాల్వకు నీరు విడుదల చేయడంతో నార్లు పోయడాని కి రైతులు సమాయత్తం అవుతున్నారు. ఇంకా వర్షాలు పడితే చెరువులకు నీరు వస్తుంది.

పోలవరం కాలువకు నీరు విడుదల చేస్తే మోటార్ల ద్వారా నీరు పెట్టడానికి రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో మోటార్లు ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మోటార్లతో పాటు విద్యుత్ సదుపాయాలు కల్పించాలని రైతులు కోరినట్లు గా తెలిసింది. మోటర్లతో పాటు విద్యుత్ సదుపాయలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని రైతులు భావిస్తున్నారు. అదే జరిగితే మెట్ట గ్రామాల్లో చెరువులకు నీరు చేరుతుంది. రెండు పంటలూ పండించుకోడానికి వీలుంటుందని రైతులు తెలిపారు. ఇప్పటికే తెంపల్లి, మెట్లపల్లి, మ ర్లపాలెం, వీరపనేనిగూడెం ఏరియాల్లో బోర్ల కింద వార్లు పోశారు. ఏదే మైనా వరి నాట్లు పడాలంటే ఆగస్టు వరకు ఆగాల్సిందే అని రైతు లు చెబుతున్నారు. రైతులకు అవసరమైన వరి వంగడాలను అందు బాటులో ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రవేటు వ్యాపారులు అధిక రేట్లకు విత్తనాలు అమ్మకుండా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు. బోర్ల కింద నాట్ల ప్రక్రియ మొదలైంది. ఏలూరు కాల్వకు నీళ్ల వచ్చిన వర్షాలు బాగాపడి చెరువులకు నీళ్ల వచ్చిన మిగతా ప్రాంతాల్లోనూ వరి నాట్లు చేపట్టనున్నారు.

పోతేపల్లిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పోతేపల్లెలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రైల్వే ఉన్నతాధికారులతో చర్చిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.జిల్లా కలెక్టర్ మంగళవారం బందరు మండలం పోతేపల్లి గ్రామం సందర్శించి డ్రైనేజీ సమస్యపై రైల్వే ట్రాక్ వద్ద ఆర్డీవో, డ్రైనేజీ, రైల్వే, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన జరిపారు.రైల్వే శాఖ బందరు గుడివాడ డబుల్ లైన్ ట్రాక్ నిర్మాణంతో గతంలో పాత ట్రాక్ ప్రక్కగా రైల్వే భూమి గుండా వెళ్లే డ్రైన్ పూడిపోవడంతో వర్షాలకు డ్రైన్ ఎదురు తన్ని పొలాలు మునగటం, ఊళ్లో రోడ్లు మునగడం జరుగుతోందని మాజీ సర్పంచ్ కాటం మధు, గ్రామస్తులు కలెక్టర్కు తెలిపారు.రైల్వే ట్రాక్ రెండువైపులా డ్రైన్ ని పరిశీలించిన కలెక్టర్ ఆర్డీవో, స్థానిక రైల్వే అధికారితో చర్చించారు. డౌన్ స్ట్రీమ్ రైల్వే ట్రాక్ ప్రక్కన డ్రైనేజీ తవ్వితే ట్రాక్ కుంగుబాటుకు గురయ్యే అవకాశం ఉందని రైల్వే అధికారి తెలుపగా, రైల్వే ట్రాక్ల భద్రత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, వారం రోజుల్లో వారు కూడా పరిశీలించే విధంగా చూడాలని, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కనుగొనాలని కలెక్టర్ నిర్ణయించారు.బందర్ ఆర్డీవో ఎం వాణి, డ్రైనేజీ శాఖ డీఈ బి. కిరణ్, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (పర్మినెంట్ వే) ఆర్. వెంకటేశ్వర్లు, తాసిల్దారు వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

నీటి రేవులు ఏర్పాటు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆర్థిక సహకారంతో మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్యచౌదరి ఆధ్వర్యంలో నీలకంటేశ్వరపురంలో గ్రామస్తుల వినియోగానికి 3 నీటి రేవులు ఏర్పాటుచేసి మంగళవారం ప్రారంభించారు. అలాగే బాబురావు మిల్లు ఏరియా 3వ వార్డులో ఒక నీటి రేవులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని తలచిన వి క్యూబ్ ఫౌండేషన్ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరును సంతరించుకుంది. వీ క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని, అంగలూరు గ్రామ మండల పరిషత్ విద్యార్థినిలకు నోట్బుక్స్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీ క్యూబ్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రతినిధులు పి. వీర రాఘవులు , ఎం. అంకాల రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అంకితభావంతో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నూతనంగా నియామకం పొందిన ఉద్యోగులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో 5 మందికి కారుణ్య నియామకాల కింద ఉత్తర్వులు అందజేశారు. అందులో బి రాజేంద్ర ను జూనియర్ ఆడిటర్ గా ఆడిట్ శాఖలో, మద్దల అవినాష్ ను జూనియర్ అసిస్టెంట్ గా రవాణా శాఖలో, షేక్ జాస్మిన్ ను జూనియర్ అసిస్టెంట్ గా గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి, విజయవాడలో, ఎలవర్తి పవన్ కళ్యాణ్ ను గ్రేడ్-2 గ్రామ రెవెన్యూ అధికారిగా ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ శాఖకు, టి.డి.పవన్ కుమార్ ను ఆఫీస్ సబార్డినేటుగా రవాణా శాఖ లో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం వారికి కలిగిందన్నారు. అందరూ బాగా పనిచేసి వారి శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలకు రెక్కలు

ప్రజాశక్తి-గన్నవరం: పది రోజులుగా గన్నవరం మార్కెట్లో కూరగాయల ధరలు మోత మోగిస్తుండటంతో జనాలు కంగారు పడుతున్నారు. టమాట, వంకాయ, బీరకాయ, కొత్తిమీర ఎన్నడూ లేని విధంగా పెరిగాయని అంటున్నారు. కూరగాయలను దిగుమతి చేసుకోవడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాట కిలో రూ.80, పచ్చిమిర్చి కేజీ 200, కొత్తిమీర కట్ట రూ. 50 ధర పలుకుతున్నాయి. వంకాయ కిలో రూ.60కి చేరింది. మిగతా కూరగాయలు కిలో రూ. 40 నుంచి రూ.50 వరకు ధరలు ఉండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. టమాటాలు కడప, మైసూర్, అనంతపురంనుంచి వస్తుంటాయని, అక్కడ పంట దెబ్బతినడంతో దిగుమతి లేకుండా పోయిందని వ్యాపారులు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి విజయవాడకు వ స్తుండగా, అక్కడ నుంచి తాము తెచ్చుకుని విక్రయిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ మార్కెట్లో ' రెట్లు పెరగడంతో గన్నవరంలో పెంచాల్సి వస్తుందని చెబుతున్నారు. కొత్తిమీర కట్ట ధర కూడా అమాంతం పెరిగిపోవడంతో దానిని కొనడానికి జనాలు ఆలోచిస్తు న్నారు. గన్నవరం మండలం లోని మెట్ట గ్రామాలైన పురుషోత్తపట్నం, వెంకట నరసింహాపురం, కేసరపల్లి, బిబిగూడెం, గోపవర పుగూడెం ఏరియాలో టమాట, బెండ సాగు చేశారు. కూరగాయలు వస్తున్నా రేట్లు మాత్రం దిగడ 0లేదు. కొత్తిమీర హనుమాన్జంక్షన్, మోపిదేవి ప్రాంతాల్లో విపరీతంగా వేస్తారని, మరో పది రోజుల్లో మార్కెట్లోకి వస్తుందని వ్యాపారులు తెలిపారు. కూరగాయలు అన్ని చోట్ల నుంచి వ స్తే అందుబాటులోకి రేట్లు తగ్గుతాయని అంటున్నారు. ఏదేమైనా ప్రస్తుతం కూరగాయ ల ధరలు జనానికి గాయాలు చేస్తున్నాయి. అధికారులు దాడులు చేయడం లేదు. ధరలు అదు పులో ఉండాలంటే అధికారులు దాడులు చేయాలని జనాలు కోరుతున్నారు.

ఖోఖో పోటీలకు బాలాజీ ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం: హీల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి గంటేటి నాగ బాలాజీ ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రదాన ఉపాధ్యాయురాలు కష్ణకుమారి మంగళవారం పత్రికలకు తెలిపారు. ఇటీవల నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ ఖో ఖో పోటీలలో

అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన బాలాజీ ఈ నెల రెండవ వారంలో తమిళనాడు లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిద్యం వహిస్తాడని కష్ణ కుమారి తెలిపారు. చక్కటి ప్రతిభ కనబరిచిన బాలాజీ ని ఈ క్రీడాకారుడికి ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు షేక్ మీరా సాహెబ్, ధనియాల నాగరాజులను కృష్ణకుమారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

రావిసాగర్ ఆశయాలను కొనసాగిస్తాం

ప్రజాశక్తి-మోపిదేవి: రావి సాగర్ 24 వర్ధంతి కార్యక్రమం మోపిదేవి మండల పరిధిలోని రావివారిపాలెం గ్రామంలో రామాలయం వద్ద మంగళవారం ఘనంగా జరిగింది. రావి సాగర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో సాగర్ సంస్కరణ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు రిటైర్డ్ హెడ్మాస్టర్ కంఠంనేని కుటుంబరావు అధ్యక్షత వహించగా గ్రామ పెద్దలు

రావి సాగర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాగర్ స్నేహితులు మాట్లాడుతూ రావివారిపాలెం గ్రామంలో గత సంవత్సరం సాగర్ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఈ సంవత్సరం సుమారు 300కు పైగా పూల మొక్కలు పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని గ్రామానికి ఎటువంటి సహాయ సౌకర్యాలు కావాలన్నా మేము ముందుంటామని వారు తెలిపారు. గ్రామ అభివద్ధిలో సాగర్ స్నేహితులుగా మా వంతు సహాయం అందిస్తామని గ్రామ పెద్దలకు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావి రామయ్య , పరుచూరి రాంబాబు, కావూరి కోదండ రామయ్య, సాగర్ తండ్రి రావి సాంబశివరావు, రావి బుల్లి కోటయ్య, సాగర్ స్నేహితులు కావూరి నరేంద్ర రావి హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించండి : రాము

ప్రజాశక్తి-గుడివాడ : అన్న ఎన్టీఆర్ నియోజకవర్గమైన గుడివాడలో సమస్యల పరిష్కారానికి సహకరిం రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. మంగళవారం ఏపీ సచివాలయంలో రాష్ట్ర మంత్రులైన బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్లను ఎమ్మెల్యే రాము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు మంత్రులకు గౌరవ సత్కారం చేశారు. అనంతరం గుడివాడలో రోడ్ల సమస్యలపై ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై గుడివాడ రోడ్ల దుస్థితిని సవివరంగా వివరించారు. ప్రధాన రహదారుల నిర్మాణానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జనార్దన్ రెడ్డి ముందుగా గోతులు పూడ్చడానికి నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే రాముతో చెప్పారు. మంత్రి జనార్దన్ రెడ్డి ప్రాధాన్య క్రమంలో ప్రధాన రహదారుల అభివద్ధికి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మన గుడివాడ అభివద్ధి కోసం అవకాశమున్న ప్రతి చోటికి వెళతానని సాధ్యమైనంత వరకు నిధులు సాధించుకు వస్తానని అతి త్వరలో గుడివాడలో ఉన్న

మంత్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

రహదారులకు మోక్షం లభిస్తుందన్నారు. అత్యవసరంగా రహదార్లపై ఉన్న గుంతలను ముందుగా పూడుస్తామని, గుడివాడలోని బైపాస్ రోడ్డు, ఇతర ప్రధాన రహదారుల అభివద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అభివద్ధి పరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

కూటమిపై అవాకులు చవాకులు సహించం

ప్రజాశక్తి - భవానీపురం : పోతిన మహేష్ కూటమి నాయకులపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని జనసేన కృష్ణా పెన్నా మహిళా కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం విద్యాధరపురంలోని 44 డివిజన్ జనసేన కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని తీవ్రంగా విమర్శించారు. హత్యలు జరిగినా జగన్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని, యువతను గంజాయి వైపు తీసుకెళ్లింది జగన్ ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గంజాయిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. హత్యకు పాల్పడ్డ మణికంఠకు కూటమి పార్టీలకు ఏమాత్రం సంబంధం లేదని విజయలక్ష్మి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు తగిన రక్షణ కల్పించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటోందన్నారు.

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు

క్రిమినల్ చట్టాల రద్దు కోరుతూ నిరసన

ప్రజాశక్తి - తిరువూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని తిరువూరు బోసుబొమ్మ సెంటర్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత చట్టంను తీసుకురావటం దుర్మార్గమన్నారు. ఈ చట్టంలో ప్రమాదాలు జరిగి డ్రైవర్ హిట్ అండ్ రన్ అయితే 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించాలని రూపొందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రేమ్ చందు, నాయకులు చెన్నారావు, రామకృష్ణ, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

వైద్యుల సంఘం ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కపేటలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మూడు, నాలుగు, ఐదు తరగతి విద్యార్థులకు గ్రామీణ వైద్యుల సంఘం ఉచిత రాత పుస్తకాలను పెన్నులను అందజేసింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామినేని భూపాలరావు మాట్లాడుతూ పాఠశాల వృద్ధికి తమ సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తి భాస్కరరావు, వివి.రామారావు, ఎన్.బెన్ని రాణి లావణ్య, ప్రధానోపాధ్యాయుడు చిత్రాల వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు అజ్మీర్ శ్రీనివాసరావు టిడిపి ప్రసాద్, గజ్జల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

వేతన, హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మున్సిపల్ కార్మికులకు వేతన హెల్త్ అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, శానిటేషన్ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన సిబ్బంది సంఖ్యను పెంచాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ వన్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారులు శానిటేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల కార్మికులు తీవ్ర మానసిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. కార్మికులకు ఇవ్వవలసిన యూనిఫామ్, సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె వెంటనే అందించాలని అన్నారు. శానిటేషన్ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన శానిటేషన్ పరికరాలు పనిముట్లు వెంటనే సప్లై చేయాలని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న శానిటేషన్, మలేరియా ఆప్కాస్ కార్మికులకు వేతన హెల్త్ అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికులను సమైఖ్యపరిచి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, దీనికి అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని సత్యబాబు హెచ్చరించారు. ఈ నిరసనలో వీరమ్మ, విజయ్ కుమారి, లక్ష్మి, రాజు, శ్రీను సూర్యనారాయణ తదితరకార్మికులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో మున్సిపల్ కార్మికులతో పాటు సిఐటియు నాయకులు బోయి సత్యబాబు

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద రిటెయిల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్) బీమా అవగాహన, జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ రాయ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి వ్యక్తికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉండేలా చూసేందుకు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ నిబద్ధతలో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. 'ఐఆర్‌డిఎఐ స్టేట్ ఇన్సూరెన్స్ ప్లాన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన ఆరోగ్య బీమా సంస్థగా, బీమాపై అవగాహనను పెంచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాగృతి కార్యక్రమాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బీమా వ్యాప్తిని పెంపొందించేందుకు మా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయని పేర్కొన్నారు.

భూగర్భ డ్రెయినేజీని అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో జెఎన్‌ఎన్యూఆర్‌ఎం పథకం ద్వారా మంజూరై ఏర్పాటు చేయబడిన భూగర్భ డ్రైనేజీ పథకం ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్య బాబు విజ్ఞప్తి చేశారు. మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ పారుదల ప్రత్యేక కమిటీ సమావేశంలో ప్రతిపాదనల రూపంలో ప్రవేశపెట్టి సమావేశంలో చర్చించారు. పశ్చిమ నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ పథకానికి పైపులైన్లు ఏర్పాటు చేసి, అవసరమైన సూయజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను కూడా నిర్మించారని, కానీ గృహ వినియోగ కనెక్షన్లు ఇవ్వడానికి పైపులు కూడా ఏర్పాటు చేసి జాయింట్లు కలపకుండా వదిలివేయడం ప్రజాధనం దుర్వినియోగమని అన్నారు.. నగరంలో అనేక ప్రాంతాల్లో సప్లై చేస్తున్న వాటర్ పొల్యూషన్‌తో కూడిన రంగు మారిన వాటర్ సప్లై చేయడం వల్ల నగర ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, వెంటనే వాటర్ పొల్యూషన్ నివారణకు తగు చర్యలు చేపట్టాలని కోరారు.

మాట్లాడుతున్న సత్యబాబు

పరిశోధనల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పరిశోధనా రంగాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని నాగాలాండ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య ఉపాసనా బోరా సింహ్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఎస్టీఈఎం పరిశోధనల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే వ్యూహాలు' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన ఆచార్య ఉపాసనా బోరా సింహ్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో పరిశోధనలు చేసేందుకు ముందుకు వస్తున్న మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉంటుందన్నారు. ప్రధానంగా విద్యారంగంలో మహిళల సంఖ్య పెరిగినా ఆ మేర పరిశోధనల్లో కనపడటం లేదన్నారు. సామాజిక చైతన్యానికి మానవ వికాసానికి సైన్స్ అండ్ టెక్నాలజీ, మ్యాథ్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో మరిన్ని ఆవిష్కరణలు రావాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడు సమాజానికి మరింత మేలు జరుగుతుందన్నారు. పరిశోధనా రంగాల్లో ఉన్న అవకాశాలను మహిళలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఆ దిశగా అవగాహనను పెంచుకోవాలని సూచించారు. ఆయా రంగాల్లో ఉన్న ఉపాధి అంశాలను సైతం పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జీ.కృష్ణవేణి నిర్వహించగా అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్యులు బోరా సింహా

పింఛన్లు అందజేత

ప్రజాశక్తి విసన్నపేట : తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన విస్సంపల్లి దయారాజ్యం విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతుంది. అదే గ్రామానికి చెందిన పెన్షన్ లబ్ధిదారుడు రాయల శ్రీనివాసరావు హార్ట్‌కు సంబంధించిన వైద్యం పొందుతున్నారు. సర్పంచ్ రాయల నాగరాణి ఆదేశాల మేరకు ఆమె భర్త రాయల సురేష్ విఆర్‌ఒ పి.పార్థసారథి విజయవాడ హాస్పిటల్‌కి వెళ్లి పెన్షన్ అందజేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ రాయల నాగరాణికి కృతజ్ఞతలు తెలిపారు.

కూచిపూడి నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం మహామండపం ఆరవ అంతస్తు నందు గల కళావేదికపై మంగళవారం సాయంత్రం విజయవాడకు చెందిన ప్రణవం కూచిపూడి నృత్యాలయ వారి ప్రణతి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. హిమగిరి తనయే, శ్రీ విఘ్నరాజం భజే, అష్టలక్ష్మీ స్తోత్రం, అయిగిరి నందిని, శివతాండవం వంటి భక్తి గీతాలకు చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

మంత్రి నారాయణను కలిసిన బుద్ధా వెంకన్న

ప్రజాశక్తి- వన్‌టౌన్ : నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంలో మంత్రి నారాయణ మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ , ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న ఆయనను శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్నింటా పురోభివృద్ధి సాధించగలదన్న నమ్మకం ప్రజల్లో వుందని అన్నారు.

సోనీ ఇండియా 7 మినీ ఎల్‌ఇడి విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సోనీ ఇండియా తమ అధునాతన ఫీచర్లు, అత్యాధునిక సాంకేతికతతో అసమానమైన వీక్షణ, ఆడియో అనుభవాన్ని అందిస్తూ, కొత్త బ్రావియా 7 సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు శాంసంగ్ షోరూం మేనేజర్ కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సిరీస్ సినిమాటిక్ కంటెంట్‌లో వాస్తవికత భావాన్ని మరింత మెరుగుపరుస్తుంది. ఇంటి వద్ద అత్యుత్తమ చిత్ర, ధ్వని నాణ్యతను అందిస్తుందన్నారు. వీక్షకులు పెద్ద స్క్రీన్‌తో సమానమైన రీతిలో చిత్రాలను ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. బ్రావియా 7 సిరీస్ విప్లవాత్మక కాగ్నిటివ్ ప్రాసెసర్ ఎక్స్‌ఆర్, మినీ ఎల్‌ఈడి, ఎక్స్‌ఆర్ ట్రిలుమినోస్ ప్రో టెక్నాలజీని మిళితం చేసి జీవితపు తరహా విజువల్స్, లీనమయ్యే ధ్వనిని అందిస్తుంది అని తెలిపారు.

విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : మాజీ సర్పంచ్ కాటేపల్లి రామయ్య విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో కాటేపల్లి రామయ్య 1971 నుండి 18 సంవత్సరాల సర్పంచిగా, సొసైటీ అధ్యక్షులుగా పని చేశారని నాయకులు తెలిపారు. అప్పట్లో సిపిఎంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన సేవలకు జులై 17, 2003 సంవత్సరంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయం నుండి జరుగుతున్న వివాదాల నేపథ్యంలో రామయ్య విగ్రహం ధ్వంసం చేశారని కారకులను శిక్షించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, మండేపూడి చంద్రశేఖర్, తమ్మినేని రాంబాబు, కంచర్ల కొండయ్య, మల్లికార్జునరావు, యాదగిరి తదితరులు డిమాండ్ చేశారు.

ఒకేషనల్ కోర్సులతో ఉద్యోగావకాశాలు

గుడివాడ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆశీర్వాదం

ప్రజాశక్తి-గుడివాడ: పిల్లల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ది గుడివాడ ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌ను స్థాపించడం జరిగిందని ప్రిన్సిపల్ పి.ఆశీర్వాదం తెలిపారు. కళాశాలను 2007వ సంవత్సరంలో ప్రారంభించిన నాటి నుండి అత్యధికంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఉన్నారన్నారు. ది గుడివాడ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఇంటర్ ఫెయిల్ అయిన వారు రెండు సంవత్సరాల కాలవ్యవధి గల ఈ ఒకేషనల్ కోర్సులు చేరవచ్చన్నారు. ప్రధమంగా ఎంపిహెచ్‌డబ్ల్యు (ఫిమేల్) నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, అగ్రికల్చర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆటో మొబైల్ టెక్నీషియన్(డీజిల్ మెకానిక్), ఎలక్ట్రీషియన్ కోర్సులను అందిస్తున్నామన్నారు. కె.నవ్య సీనియర్ ఎంపీహెచ్‌డబ్ల్యులో వెయ్యి మార్కులకు 850 మార్కులు, జి సంయుక్త జూనియర్ ఎంపీహెచ్‌డబ్ల్యులో 500 మార్కులకు 469 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. వంద శాతం ఉద్యోగావకాశాలు గల ఒకేషనల్ కోర్సులు అందిస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రులలో, సచివాలయాల ఉద్యోగాలలో ఎక్కువమంది తమ కళాశాల విద్యార్థులు అత్యధికంగా ఉన్నారన్నారు.

జగన్‌కు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: బెంగళూరు పర్యటన ముగించుకున్న మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి నేతలు స్వాగతం పలికారు. అనంతరం కారులో తాడేపల్లిలోని ఇంటికి వెళ్లారు.

నీటి మోటార్లను ఉపయోగించుకోండి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం: పోలవరం కాలువ పరిధిలో సాగునీటి సమస్య పరిష్కారం కోసం విద్యుత్ మోటార్లను ఉపయోగించుకోవాలని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రైతులకు, కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా గత పదేళ్లుగా పోలవరం కుడికాల్వపై నా సొంత ఖర్చులతో 500 మోటార్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పట్టిసీమ నీటిని పంట పొలాలకు, చెరువులకు మళ్ళించడం జరిగింది. అదే విధంగా ఏలూరు కాల్వపై కూడా 150 మోటార్లు ఏర్పాటు చేసి చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరు చేరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కారణంగా నియోజకవర్గంలో మెట్ట డెల్టా ప్రాంత ఆయకట్టు స్థిరీకరణ జరిగి, తాగు, సాగు చెరువులు పుష్కలంగా జలకళను సంతరించుకున్నాయని పేర్కొన్నారు. దాదాపు 500 మోటార్లు, ఇతర సామాగ్రి రైతుల వినియోగానికేనని, గతంలో మాదిరిగానే రైతులు, రైతు నాయకులు కమిటీలుగా ఏర్పడి యథావిధిగా పట్టిసీమ నీటిని పంట పొలాలు, చెరువులకు మళ్లించేందుకు వీలుగా మోటార్లను ఉపయోగించుకోవాలని కోరారు.

రేపు పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం

ప్రజాశక్తి-చల్లపల్లి: ఈ నెల నాల్గో తేదిన జరిగే పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం పిలుపునిచ్చారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీట్ నెట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిందని చెప్పారు. ఈ బంద్‌లో ఎల్‌కెజి నుండి పీజీ విద్యార్థుల వరకు పాల్గొనాలని కోరారు. నీట్ పరీక్ష నిర్వహించే ఎన్‌టిఎను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మొరపెట్టుకున్నా ఎటువంటి స్పందనా లేకపోవడం దారుణమన్నారు. మంత్రి ఎన్‌టిఎను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని చెప్పారు కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామనిగానీ, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహిస్తామనిగానీ ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యమని విమర్శించారు. నీట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన ఎన్‌టిఎను రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** ఈ నెల 4న దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ కార్యదర్శి ఎస్.సమీర్ కోరారు. మంగళవారం గుడివాడ సుందరయ్య భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్‌టిఎను రద్దు చేయాలని, పీహెచ్‌డి అడ్మిషన్లకు అమోదించిన నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రథమ కర్తవ్యం : వర్ల



ప్రజాశక్తి-పెదపారుపూడి: రాష్ట్రంలో ప్రజారోగ్య రంగాన్ని మెరుగుపర్చేందుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. స్టాఫ్ దయేరియా కార్యక్రమంలో భాగంగా యలమర్రు గ్రామంలోని ప్రాథమిక చికిత్స కేంద్రంలో వైద్యులతో ఆయన మంగళవారం సమీక్షించారు. అనంతరం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిచ్చి పని చేస్తోందన్నారు. గతంలో వాటర్ ట్యాంకుల్ని శుభ్రం చేయకపోవడం, మురుగు నీటి వ్యవస్థ సరిగా లేకపోవడం వంటి కారణాలతోనే డయేరియా వ్యాపిస్తోందన్నారు. ఆరు నెలల క్రితమే పనులు చేయాల్సి ఉండగా.. గత పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించారన్నారు. తాగునీరు, మురుగు నీటి వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరు అనూష, డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడికి కపిల ఆవు బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరానికి చెందిన ఆదర్శ రైతు మండవ వెంకట ప్రభాకరరావు టిటిడికి కపిల ఆవును బహూకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి రెండు కపిల ఆవులను అందించిన రైతు ప్రభాకరరావు కావడం విశేషం. గో కేంద్రంలోని సిబ్బందికి ఆవు, దూడను మంగళవారం అప్పగించారు. కపిల ఆవుకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

ఎజిఅండ్ఎస్ఎస్‌లో అడ్మిషన్ల ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఎజి అండ్ ఎస్ఎస్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి డిగ్రీలో వివిధ కోర్సుల్లో చేరేందుకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ మంగళవారం తెలిపారు. కళాశాలకు వచ్చి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, పదోతరగతి మార్కుల లిస్ట్, ఇంటర్ మార్కుల లిస్ట్, క్యాస్ట్ సర్టిఫికెట్, రేషన్‌కార్డు, ఇంటర్ స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఇన్కమ్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్టు ఫొటోలతో కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 9849244585, 9553539203 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక నారాయణరావు నగర్ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన గరికపాటి యశోధకు మంగళవారం పాస్టర్ గోల్కొండ డేవిడ్, కాజా చేతన్ బాబు మిత్రబృందం తరపున రూ.15వేలు వ్యయం, బియ్యం, నిత్యావసర సరుకులు, మంచం, వంట పాత్రలు, నూతన వస్త్రాలు, దుప్పట్లు, కోడిగుడ్లు, కుర్చీలు, కూరగాయలు, గ్యాస్ స్టవ్, కొంత నగదు సహాయం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి భాస్కరరావు, పి.నిరంజన్, దాసి కోటేశ్వరరావు, వి.మోహన్, ఆకుల రవి, జి.రాజశేఖర్, అడపా కోదండ రామయ్య, పరిశే సతీష్, ఆకుల భరత్, సూదాని అనీల్ పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు: జీవనాధారానికి ఉపయోగపడుతున్న కాడెద్దును ప్రమాదంలో కోల్పోయిన రైతు కూలీకి ఉయ్యూరుకు చెందిన పుప్పాల శ్రీకాంత్ రూ.10 వేల ఆర్థిక సాయం మంగళవారం అం దజేశారు. తోట్లవల్లూరు మండల తోడేళ్లదిబ్బకు చెందిన రైతుకూలీ లంక పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఎద్దుబావిలో పడి మృతిచెందింది. ఎద్దును కోల్పోయి జీవనాధారానికి ఇబ్బంది పడుతున్న వెంకటరమణకు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.



తేజకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా నియమితులైన తేజ డిజిటల్స్ అధినేత నెరెళ్ల తేజ సాయివెంకటేష్‌ను టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి ఆధ్వర్యంలో యువకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం తేజను కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా సేవాకార్యక్రమాలు నిర్వహించి ఉయ్యూరు క్లబ్‌ను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి వెంట్రప్రగడ వీరాంజనేయులు, జంపాన నరసింహారావు, నెరుసు బాలకృష్ణ, రాజులపాటి వెంకట్, జంపాన తేజ పాల్గొన్నారు.

ఉత్తమ శిక్షణ... అత్యుత్తమ క్రమశిక్షణ

రిషి పారామెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శరత్‌బాబు

ప్రజాశక్తి-గుడివాడ: ఉత్తమ శిక్షణ, అత్యుత్తమ క్రమశిక్షణతో గుడివాడలో రిషి, అలాగే గన్నవరంలో ఆనంద్ పారామెడికల్ కాలేజీలు ముందుకు దూసుకుపోతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ కె.శరత్‌బాబు పేర్కొన్నారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో శరత్‌బాబు మాట్లాడుతూ పదో తరగతి పాసైన విద్యార్థులు తమ కళాశాల నుంచి

అకౌంట్స్ అండ్ టాక్సేషన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఎంపిహెచ్‌డబ్ల్యు(ఫిమేల్) నర్సింగ్ కోర్సులలో తమకు ఇష్టం వచ్చిన కోర్సులు నేర్చుకోవచ్చన్నారు. తమ కళాశాల రాష్ట్ర ప్రభుత్వంచే 2సార్లు ప్రతిభా పురస్కారాలు సాధించిన ఏకైక సంస్థ తమదేనన్నారు. స్థాపించిన అనతి కాలంలోనే ఏడు సార్లు స్టేట్ మొదటి ర్యాంకు సాధించడం, అనేకమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. కోర్సు పూర్తయిన వెంటనే అప్రెంటిస్ చేయడం ద్వారా సత్వర ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. 2023-24 సంవత్సరంలో వై హేమలత ఎంఎల్‌టి మొదటి సంవత్సరంలో 500 మార్కులకు 465 మార్కులు, జి శైలు ఎ అండ్ టి రెండవ సంవత్సరంలో వెయ్యి మార్కులకు 920 మార్కులు, జి.సిరి ఎంపిహెచ్‌డబ్ల్యు రెండవ సంవత్సరంలో 919 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌లో నిలిచారన్నారు.

కవి లింగనకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 'ఓ మనిషి ఇకనైనా మారవా' అనే కవితను రచించిన కవి లింగన బోయిన హనుమంత రావు ప్రశంసా పత్రం అందుకు న్నారు. సూర్యాపేటలోని శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గత నెల 30వ తేదీ శ్రీశ్రీ కళావేదిక వారి 136 జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో గంఢ్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను రచించి వినిపించిన 'ఓ మనిషి ఇకనైనా మారవా' అనే కవితకు గానూ తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సభ్యులు నాళేశ్వరం శంకరం, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సన్మానించి, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు.

పెంచిన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పేదల జీవన ప్రమాణాలు పెరిగేందుకు సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు ఎన్టీఆర్ ఆశయాల సాధనకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్ణప్రసాదు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాన్య కార్యకర్తలా పెన్షన్ అందిచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 372గానూ పెంచిన ఫించన్ సొమ్మును రూ.25,42,500 లను లబ్ధిదారులకు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశాలతో స్థానిక టిడిపి నాయుకులు నాదెళ్ల చెన్నకేశవరావు, సర్పంచ్ శ్రీనివాసరావు ఎంపిటిసి మారయ్య, మాజీ సర్పంచ్ రాంబాబు, డేవిడ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కంచికచర్ల : పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పేర్కొ న్నారు. పర్యా వరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ అనే అంశంపై మంగళవారం కంచికచర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రకృతిని పచ్చల హారంగా ఉంచడం మన బాధ్యత అని తెలియజేస్తూ మొక్కలను నాటుదాం, చెట్లను పెంచుదాం,స్వచ్ఛమైన గాలిని పీల్చుదాం, నీటిని పొదుపు చేద్దాం అనే నినాదాలతో స్థానిక చెవిటికల్లు రోడ్‌లో మానవహారం నిర్వహించారు. కంచికచర్ల పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ మొక్కలను పెంచడం ఒక్క అలవాటుగా మార్చుకోవాలన్నారు. డీన్ సాంబశివ రావు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంచికచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సమన్వయంతో అతిసార నివారణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అతిసారను అదుపు చేయాలంటే అన్ని శాఖల సమన్వయంతో అదుపు చేయాలని బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎన్.అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని బూచవరం గ్రామంలో మంగళవారం ఆశా వర్కర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అతిసార అనేది వాంతులు, విరోచనాల వల్ల వచ్చేదని రోజుకు ఒకటి, రెండు సార్లు విరోచనాలు అయితే ఆయా ఉప కేంద్రాల్లో చికిత్స చేయించి పంపించడం జరుగుతుందని, ఐదు, ఆరు సార్లు విరోచనాలు అయితే దగ్గర్లో ఉన్న మెడికల్ క్యాంపునకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు విధిగా పంపించాలని అన్నారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఆయా గ్రామాల్లో వారు చూడకుండా అతిసార బాధితుడు నేరుగా హాస్పిటల్‌కు వస్తే అటువంటి ఎఎన్ఎం, ఆశా వర్కర్‌లపై తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తమ పరిధిలో పూర్తిస్థాయిలో సర్వేచేసి తమకు నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు క్లోరిన్ టాబ్లెట్ వాడే విధానాన్ని, ఓఆర్ఎస్ ప్యాకెట్ ఎలా వినియోగించాలో వివరించారు. హ్యాండ్ వాష్ ఆరు స్టెప్పులలో రెండు నిమిషాల పాటు చేసుకునే విధానాన్ని ఆశ వర్కర్లకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఎం.స్రవంతి, సూపర్ సూపర్వైజర్ వెంకట్రావు, పిహెచ్ఎన్.రత్నం, హెచ్.అలివేలు, నాగేశ్వరమ్మ, సిహెచ్ఓ వివిఎన్ లక్ష్మి, ఫార్మసిస్ట్ అనిల్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సమావేశంలో చేతి శుభ్రతను చూపుతున్న డాక్టర్ అనిల్,ఆశ వర్కర్

'డిమాండ్స్ డే' కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - మైలవరం : దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మిక చట్టాలను రక్షించాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 10న సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఈ నెల 10న సిఐటియు ఆధ్వర్యంలో జరిగే డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని ముఠా కార్మికులతో కలిసి మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో 44 లేబర్ చట్టాలును రద్దు చేసిందని దాని స్థానంలో, 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని వీటివల్ల కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని అన్నారు. కనీస వేతనం చట్టాన్ని అమలు చేసే పరిస్థితి లేదని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మారేశ్వరరావు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, పి సాయి తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో కరపత్రాలు విడుదల చేస్తున్న సుధాకర్ తదితరులు

డేటా ఎంట్రీకి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నిరుద్యోగ యువతి (మహిళలకు) ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహిళలకు పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్‌కుమార్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ నందిగామలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10, ఇంటర్, డిగ్రీ అపైన అర్హత కల్గిన అభ్యర్థులకు ప్రత్యేకంగా 2 నెలలు పాటు డొమెస్టిక్ డేటా ఎంట్రీ కోర్సుకు ఐదో తరగతి అపైన అర్హత గల మహిళలకు టైలరింగ్ కోర్సులో ఉచిత శిక్షణకు ఉంటుందన్నారు. 10వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్‌కుమార్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఎమ్.రమేష్‌బాబు తెలిపారు. ఈ కోర్సులకు ఎంపికైన విద్యార్థుల (మహిళలకు) టైలరింగ్, డేటా ఎంట్రీ కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ సౌకర్యం కల్పిస్తామని శిక్షణ అనంతరం ప్రముఖ్య సంస్థలో ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యర్థులు తమ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఈ మెయిల్ ఐడి, మొబైల్ నెంబర్‌తో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ నందిగామలో ఉదయం 10 గంటలకు సంప్రదిచాలన్నారు. పూర్తి వివరాలకు 8919951682 నెంబరును సంప్రదించాలని గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ ప్రిన్సిపల్ ఎం.రమేష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు.

4న దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందిగామ : 4న జరిగే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో బంద్ పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 4న దేశంలో గల విద్యాసంస్థలన్నీ ఎల్‌కెజి నుండి పిజి వరకు బంద్ పిలుపు నిచ్చిందన్నారు. దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనీవిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్‌టిఎను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మొరపెట్టుకున్నా ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. ఈ సందర్భంగా నీట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని డిమాండ్ చేస్తూ, అల్లూరి స్ఫూర్తితో బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ కాజు, ప్రయోధర్, వెంకటేష్, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపినాయక్

నందిగామ కళాకారులకు బహుమతులు

ప్రజాశక్తి - నందిగామ : పాకాలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం అధ్యక్షులు పాకాలపాటి రోశయ్య చౌదరి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణంలో సీతారామ కళ్యాణం మండపంలో జరిగిన ఏకపాత్ర పోటీలలో నందిగామ చెందిన గుఱ్ఱం జాషువా కళాపీఠం అధ్యక్ష కార్యదర్శులు రెండు బహుమతులు కైవసం చేసుకున్నారు. సత్యహరిచ్చంద్ర నాటకం నుండి కాటిసీను ఏకపాత్రలో కస్తాల దుర్గారావు రెండో బహుమతి, సిలువదారి నాటకం నుండి యూదా ఏకపాత్రలో దొండపాటి సుధాకర్ కన్సోలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నారు. వీరిని గుఱ్ఱంజాషువా కళాపీఠం సభ్యులు వేల్పుల మాణిక్యరావు, కస్తాల ఆనందరావు, పులి రామారావు, చిమటా బాపిరాజు, కోట యాకోబు అభినందించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ప్రైమరీ హెల్ప్ సెంటర్ వైద్యాధికారి రేష్మ బేగం సూచించారు. పట్టణంలోని పలు వార్డుల్లో వైద్యారోగ్య సిబ్బంది అతిసార నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫీవర్ సర్వే నిర్వహించారు. వాన కాలంలో గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల దోమల ద్వారా లార్వా వృద్ధి చెంది తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. బ్యాక్టీరియా, ఫంగ స్ వ్యాప్తి చెంది జలుబు, దగ్గు, జ్వరం, డయేరియా, టైఫాయిడ్, మలేరియా విజృంభిస్తాయన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడు క్కోవాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను భుజించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీరు తాగాలని తెలిపారు. దోమతెరలు వినియోగించాలని సూచించారు. కలుషిత నీరు తాగడం వల్ల వాంతులు విరోచనాలు సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని, ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించి జలుబు దగ్గు జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ కె.రవి, హెల్త్ విజిటర్ ఎస్‌కె.ఆషాబీల పర్యవేక్షణలో సచివాలయం హెల్త్ సెక్రటరీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛను అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బలుసుపాడు గ్రామ సచివాల యానికి చెందిన దొడ్డి జయరాజు తండ్రి జోసెఫ్ వృద్ధాప్య పెన్షన్ దారుడు. ఇటీవల తొంటి విరిగి విజయవాడ స్వర హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసు కున్న బలుసుపాడు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వాసు బ్రహ్మం స్వయంగా విజయవాడ వెళ్లి లబ్ధిదారులకు రూ.7 వేలు పెన్షన్ అందజేశారు.

పింఛను ఇస్తున్న దృశ్యం

శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడిలో వేంచేసియున్న శ్రీ పద్మావతి, గోదా సమేత ధ్వజయుత శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం 20వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పాల్గొన్నారు. ఎంఎల్‌ఎకు దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.

మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో అన్ని పని చేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు అందరూ కలిసికట్టుగా పటిష్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ నుండి స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, లోకల్, ఇంటర్నల్ కమిటీల సభ్యులు, నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పనిచేసే ప్రదేశాల్లో ప్రతి ఒక్క మహిళకు రక్షణ కల్పించే ఉద్దేశంతో లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని ప్రభుత్వం 2013 నుండి అమలులోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకోసం తాను చైర్ పర్సన్ గా 5 మంది సభ్యులతో స్థానిక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో మహిళల పట్ల ప్రత్యేక

శ్రద్ధ వహించే సామాజిక కార్యకర్తగా విశ్రాంత ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సువిజ్ఞ, సిడిపిఓ సముద్ర వేణి, బాలల హక్కుల ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ , న్యాయ సలహాదారులుగా కోటేశ్వరమ్మ ఐసిడిఎస్ పిడి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లోనే కాకుండా అన్ని పని చేసే ప్రదేశాల్లోనూ సంఘటిత, అసంఘటిత రంగాల్లో మరో 5 మంది సభ్యులతో అందులోనూ 50 శాతం మహిళలతో అంతర్గత కమిటీలను (ఇంటర్నల్ కమిటి) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఈ కమిటీలు సజావుగా పటిష్టంగా పనిచేస్తున్నాయా లేదా పర్యవేక్షించేందుకు 29 మంది నోడల్ అధికారులను రెవెన్యూ మునిసిపల్ శాఖల నుండి నియమించడం జరిగిందన్నారు. ఎక్కడైనా మహిళలు లైంగిక వేధింపులకు గాని, హింసకు గురైనా గాని, మహిళల పట్ల భౌతికంగా, మాటల రూపంలో చేతల రూపంలో అసభ్యకరంగా ప్రవర్తించిన గాని వెంటనే అంతర్గత కమిటీలకు ఫిర్యాదు చేయవచ్చని వారు నోడల్ అధికారుల ద్వారా స్థానిక కమిటీ దష్టికి తీసుకువచ్చి తన పరిధిలో బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు అన్ని విధాల అండగా ఉంటూ రక్షణ కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్క మహిళలోనూ తమకు ఏదైనా జరిగితే ఆదుకునేందుకు చట్టం ఉందనే నమ్మకాన్ని బలంగా వ్యాప్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐసిడిఎస్ పిడి ఎస్. సువర్ణ, ఈవో విజయలక్ష్మి, సఖి కేంద్రం పరిపాలనాధికారి అర్చిస్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో రాణించాలి : సునీత

ప్రజాశక్తి-పమిడిముక్కల

విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లో ప్రావీణ్యత సాధించాలని ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అందిపుచ్చుకొని లక్ష్యాలను చేరుకోవాలని గ్రామ సర్పంచి ముళ్లపూడి సునీత అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో, వీరంకిలాకు ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకొస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సుధా వాణి, టిడిపి నాయకులు ముళ్లపూడి శీను, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ రైల్వే స్టేషన్‌లోని ఒకటో ప్లాట్‌ఫారం మీద గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ ఐ వెంకటేశ్వరరావు కథనం ప్రకారం ఊరు, పేరు, చిరునామా తెలియని సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు ఫ్లాట్ ఫామ్ వద్ద మృతిచెంది ఉన్నాడన్నారు. పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. మృతుని సమాచారం తెలిసిన వారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440627570కి తెలియజేయాలని కోరారు.

ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ఏకగ్రీవం

ప్రజాశక్తి-ఉయ్యూరు

సిబిసిఎన్‌సి సంఘాల అభివృద్ధి ఆస్తుల పరిరక్షణలో ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ నిరంతరాయంగా పనిచేస్తుందని నూతన కార్యదర్శి వల్లూరు రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఐలో బెనెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ లో ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. నూతన అధ్యక్షులుగా రెవ. కె. ఏసుదాసు ట్రెజరర్ గా కె. సుధాకరబాబు మరియు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక నిర్వహణాధికారిగా శ్రీమతి సుజాత జాన్ వెస్లీ వ్యవహరించారు.

రుణమాఫీకి గడువు ఇవ్వండి

యూనియన్ బ్యాంకు మేనేజర్‌కు టిడ్కో లబ్ధిదారుల వినతి

ప్రజాశక్తి-గుడివాడ: టిడ్కో కాలనీలో యూనియన్ బ్యాంక్ వారు బకాయిలు చెల్లించని వారికి 60 రోజుల్లో చెల్లించకపోతే అపార్ట్మెంట్ స్వాధీనం చేసుకొని వేలం పెట్టి ఆస్తి రికవరీ చేసుకొంటామని బెదిరిస్తూ నోటీసులు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ టిడ్కో అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో గౌరీశంకర్ పురం లోని యూనియన్ బ్యాంక్ మేనేజర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సోమవారం కమిటీ కార్యదర్శి సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు బసవ అరుణ మాట్లాడుతూ నెల వారీ గా కిస్తీలు చెల్లించే విధంగా మార్పులు చెయ్యాలని ఒకేసారి 30 వేలు, 40 వేలు చెల్లించలేరని తెలిపారు. తాము ప్రభుత్వం తో మాట్లాడి రుణమాఫీ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని, అంత తీవ్రంగా ఒత్తిడి చేయకుండా కొంత గడువు వెసులుబాటు ఇవ్వాలని కోరారు. ఒత్తిడికి తట్టుకోలేక అనేక కుటుంబాలు చితికి పోతున్నాయన్నారు. దీనికి బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించి నెలవారీ కిస్తీలు మార్పుకు

మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

అంగీకరించారు. ఋణమాఫీ సంగతి మాత్రం తనకు తెలియదని రికవరీ చేసుకొనే హక్కు బ్యాంకులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆర్ .సంగమ్మ, కమిటీ ఉపాధ్యక్షురాలు నూరున్నిసా, సహాయ కార్యదర్శి గౌస్ ఉపద్యక్షురాలు దుర్గ, పార్వతి, మణిక్యమ్మ, అన్నపూర్ణ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో సేవలందించిన సాల్మన్‌రాజు : షాహిద్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: సాంఘిక సంక్షేమ శాఖలో 28 సంవత్సరాల పాటు నిబద్ధతతో సాల్మన్‌రాజు సేవలు అందించారని ఆ శాఖ డిడి ఎస్.కె షాహిద్‌బాబు తెలిపారు. సోమవారం రాత్రి అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం హాలులో సాల్మన్ రాజు ఉద్యోగ విరమణ, అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా షాహిద్‌బాబు మాట్లాడుతూ ఆయన ఎక్కడ విధులు నిర్వహించిన సిబ్బందితో పని చేయించడంలో ఆయన ఆయనే సాటి అని కొనియాడారు. ఎవరిని ఒప్పించకుండా పనిలో రాజీ పడకుండా ఆ శాఖకు సంబంధించిన వసతి గహాలలో విద్యార్థులకు వసతి కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించే వారిని తెలిపారు. హాస్టల్ వార్డెన్‌లకు, విద్యార్థులకు తగిన విధంగా సలహాలు సూచనలు అందిందచేవారని చెప్పారు. అటువంటి ఉద్యోగి ఉద్యోగ విరమణ తమ శాఖకు అవనిగడ్డ సబ్ డివిజన్ కు లోటు లాంటిది అన్నారు. మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాల్మన్‌రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ బాబు, పూర్ణచంద్రరావు, సురేష్, లంకేశ్వరరావు, ఆర్ అనురాధ, బి శ్రీనివాసరావు, ఆర్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అతిసార రాకుండా జాగ్రత్తలు పాటించాలి : స్నేహ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అతిసార నుండి చిన్నారులను, వద్ధులను కాపాడుకోవాలని మోదుమూడి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జన్ను స్నేహ పిలుపునిచ్చారు. స్టాఫ్ డయేరియా ప్రోగ్రాం లో భాగంగా అవనిగడ్డలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలకు డయేరియా నిర్మూలనపై అవగాహన కల్పించారు. సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఎక్కువగా నిమోనియా వ్యాధి డయేరియా వ్యాధితోనే మత్యువాత పడుతున్నారని వీరితో పాటు వద్ధులు కూడా డయేరియాకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి డయేరియా నిర్మూలనకు కషి చేయాలన్నారు ఇందుకోసం వాంతులు విరోచనాలతో పాటు దాహం చిరాకు లక్షణాలు గమనించి వెంటనే ఆశ

కార్యకర్తలకు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగటం మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్సు వేసి దోమల ద్వారా నిర్మూలనకు చర్యలు చేపట్టాలని సూచించారు. జింక్ టాబ్లెట్లు తప్పనిసరిగా 14 రోజులపాటు వేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం రెండు నెలల్లో ఎనిమిది సార్లు ఆశ వర్కర్లు గృహాలను సందర్శించి అతిసారం గురించి సర్వే చేస్తారని తెలిపారు. విరేచనాలు వాంతులతో బాధపడే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందచేస్తారని స్నేహ చెప్పారు. బేకనోరు పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ బి రాహుల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో రెడ్డయ్య, హెచ్‌వి మేరీ, భార్గవి, మౌనిక ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నివాసయోగ్యమైన స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-మోపిదేవి: మేరకనపల్లి పంచాయితీ చిరువోలు గ్రామంలో 52 లబ్ధిదారులకి గత ప్రభుత్వంలో చిరువోలు కరకట్ట పక్కన నివాసానికి పనికిరాని స్థలాలను అంటగట్టారని పలుమార్లు మచిలీపట్నం కలెక్టర్ ఆఫీస్‌కి అర్జీ పెట్టుకున్న కూడా ప్రయోజనం లేకుండా పోయింది అని చిరువోలు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవి ఎమ్మార్వో గత ప్రభుత్వ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌ని కలవండి తమ వల్ల అయితే ఏమి కాదని

ఎమ్మార్వో చెప్పారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ను కూడా కలిసి అర్జీ ఇవ్వగా తీసుకుంటే ఆ స్థలాలు తీసుకోండి లేకపోతే ఎటువంటి స్థలాలు రావు అని అర్జీ ఇచ్చిన గ్రామ ప్రజలకు చెప్పారు. ఆ తర్వాత ఒక సంవత్సరం తర్వాత మన ప్రస్తుత ఎమ్మెల్యే మండల బుద్ధప్రసాద్ ూడా వచ్చి ఆ స్థలాలను పరిశీలించి ఈ స్థలాలు నివాసానికి అనుగుణంగా లేనందున రాబోయే ప్రభుత్వంలో చేస్తానని ఆనాడు హామీ ఇచ్చారు సీఎం దష్టికి తీసుకువెళ్లి వేరే స్థలాలు మీకు కేటాయించేలా చూస్తానని ఆ రోజున గ్రామ ప్రజలకు మాట ఇచ్చారు. ఆ విషయాన్ని కూడా మోపిదేవి మండలం జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు తెలిపారు. గ్రామ ప్రజలు జడ్పిటిసి సభ్యులు మల్లికార్జునరావు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని గ్రామ ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు, బెజవాడ నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి లెనిన్, మద్దాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భోజనం ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం దాతల సాయంతో భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. స్థానిక అమ్మా టీ స్టాల్ నిర్వాహకుడు వంశీ కష్ణ మరియు మురాల శివాజీ 135 భోజనం పళ్లెములు పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మా టీ స్టాల్ నిర్వాహకులు వంశీ కష్ణ మాట్లాడుతూ తానూ ఇదే పాఠశాలలో చదివానని, పేదరికం వల్ల పదవ తరగతి

వరకే చదుకున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ప్రభుత్వ గ్రామ దాతల సేవలను సద్వినియోగం చేసుకుని వద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి బి.వెంకటేశ్వరరావు అభినందించారు.

హరిప్రసాద్‌కు అభినందన

ప్రజాశక్తి-అవనిగడ్డ: జనసేన పార్టీ తరపున నూతన శాసనమండలి సభ్యత్వానికి ఎంపికైన జనసేన పార్టీ మీడియా ఇంచార్జ్ పి హరిప్రసాద్ను అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. హరిప్రసాద్‌ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం ద్వారా పార్టీ కోసం కష్టపడిన

వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి రుజువు చేశారని బుద్ధ ప్రసాద్ తెలిపారు.

పారిశుధ్యం మెరుగుపడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కమిషనర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ మంగళవారం రాత్రి నగరంలో కోనేరు సెంటర్, బస్టాండ్ సెంటర్ వద్ద శానిటేషన్ పరిస్థితి పరిశీలించారు. ఈ నెల 29 శనివారం కలెక్టర్ కోనేరు సెంటర్ సందర్శించినప్పుడు కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సెంటర్ వైపు వెళ్లే మార్గం లో డస్ట్ బిన్ తొలగించి, పూల కుండీలు ఏర్పాటు చేసి, బయో టాయిలెట్లు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయగా వాటిని పరిశీలించి కలెక్టర్ సంతప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టర్ చల్లపల్లి రోడ్డు వైపు డస్ట్ బిన్ తొలగించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కాపలా ఉంచాలని అన్నారు. పండ్ల వర్తకులతో మాట్లాడి ఆయా షాపుల నుండి చెత్త సేకరించుటకు ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. నగరంలో దశల వారీగా డస్ట్ బిన్లు తొలగించి, నగరం పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

6,7 తేదీల్లో ఎపి వాలీబాల్ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కెవిఆర్ కాలేజిలో జూలై 6,7 తేదీల్లో ఎపి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ క్రీడలు నిర్వహించనున్నట్లు నందిగామ కెవిఆర్ కాలేజ్ పిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి ఆంధ్ర ప్రదేశ్ వాలీ బాల్ ఛాంపియన్‌షిప్ (ఇంటర్-డిస్ట్రిక్ట్) కెవిఆర్ కళాశాల, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్ టి ఆర్ జిల్లా వాల్ బాల్ అసోసియేషన్, ఎస్‌ఆర్ డీలక్స్ స్పోర్ట్స్ అండ్ సర్వీసెస్ సంయుక్త నిర్వహణలో, మొదటి ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ (ఇంటర్-డిస్ట్రిక్ట్) జూలై 6, 7, 2024న కెవిఆర్ కళాశాల, నందిగామలో జరుగుతుందన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ పోటీల్లో బాలురు, బాలికలకు, వయస్సు ప్రాతిపదికన క్రింది విభాగాల్లో నిర్వహించబడతాయన్నారు. అండర్ 14, అండర్ 16, అండర్ 18, సీనియర్స్‌కు ఈ అవకాశాన్ని అందించిన రంభా ప్రసాద్, ప్రెసిడెంట్ వాలీబాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ సి.అన్వర్ బాషా, ఆంధ్ర ప్రదేశ్ జనరల్ సెక్రటరీ, వాలీబాల్ అసోసియేషన్‌లకు విశేష ధన్యవాదాలు తెలిపారు. క్రీడా కారులను ప్రోత్సహించి, వారి నుండి ప్రేరణ పొందాలని తెలి పారు. వాసిరెడ్డి నాగేశ్వరరావు, బి.ముకుంద్‌కుమార్, అధ్యక్షుడు, జిల్లా వాలీబాల్ సంఘం, వి.హరి కుమార్, కార్యదర్శి, ఎన్టీఆర్ జిల్లా వాల్‌బాల్ సంఘం వారు పాల్గొన్నారు.

నాసా కాంటెస్ట్‌లో 'శ్రీచైతన్య' సత్తా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) కాంటెస్ట్‌లో ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ ఐనూల్ అన్నారు. మంగళవారం శ్రీ చైతన్య పాఠశాలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023-2024వ సంవత్సరానికి నేషనల్ లెవెల్‌లో జరిగిన కాంటెస్ట్ నాసాకు ప్రాజెక్టులు తయారు చేసిన వారిలో ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య నుండి 23 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో ఏడుగురు విద్యార్థులు నేషనల్ లెవెల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారని ఆయన అన్నారు. నాసాకు ప్రాజెక్టులు తయారు చేయటం జాతీయ స్థాయిలో జరిగిందని ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనపరచడం సంతోషకరమైన విషయమన్నారు. భవిష్యత్తులో కూడా తమ ఉత్తమమైన ప్రతిభను కనపరచి పాఠశాలకు మంచి పేరు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ.వినోద్ కుమార్, కోఆర్డినేటర్ సురేష్, డీన్ పుష్పరాజ్యం నాసా ఇన్‌ఛార్జ్ నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చార్టర్డ్ అండ్ డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌లో చార్టర్డ్ అండ్ డాక్టర్స్ డేని పురస్కరించుకొని వి 212 ఎ జిల్లాలోని రీజియన్ వి జూన్ 1 పరిధిలో కొందరిని మంగళవారం సత్కరించారు. డెంటల్ ఆర్యవైశ్య దంత వైద్యురాలు డాక్టర్ బొగ్గవరపు సునీత, హోమియోపతి డాక్టర్ నకరికంటి జనార్ధన, జగ్గయ్యపేట వైశ్య ఆడిటర్ చలువది సుస్మిత, రాజీవ్, దంత వైద్యులు డాక్టర్ శ్రీరామ్ సంజయ్ కృష్ణ రోహన దంత వైద్యశాల సిబ్బందిని వాసవి క్లబ్ ఆనంద వనం, నందనవనం క్లబ్‌ల సభ్యులు సత్కరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్న ఐదుగురు వైద్యులను సన్మానించారు. లయన్స్ క్లబ్ జగ్గయ్యపేట అధ్యక్షులు శ్రీరామ్ బద్రి నారాయణ, సెక్రెటరీ బండారు రవికుమార్, ట్రెజరర్ కొమ్మవరపు కరుణాకర్ పాల్గొన్నారు. పట్టణానికి చెందిన వైద్యులు సామినేని నరసింహారావు, డాక్టర్ రాజా కేశవ్ ప్రసాద్, డాక్టర్ శ్రీరామ్ సంజయ్, డాక్టర్ తిలక్, డాక్టర్ ఎం.కృష్ణ చైతన్య వైద్యులను సన్మానించారు.

వైద్యరంగంలో పురోగతికి మాక్సికాన్ సదస్సులు దోహదం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ ఆధ్వర్యంలో కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సిఎంఈ) కార్యక్రమం అయిన మ్యాక్సికాన్ -24ని విజయవాడలోని మాక్సివిజన్ ఐ హాస్పిటల్‌లో మంగళవారం నిర్వహించారు. జ్ఞానాన్ని పంచుకోవడానికి, నేత్ర వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి మాక్సికాన్ -24 ఒక అద్భుతమైన వేదిక అని మాక్సివిజన్ ఐ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఏఎవీ రామలింగారెడ్డి అన్నారు. విజయవాడ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ వారి మద్దతు సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. మ్యాక్సీకాన్ - 24 వంటి ఈవెంట్‌లు వైద్యపరమైన పురోగతిలో ముందంజలో ఉండటానికి రోగి ఫలితాలను మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. పాథోఫిజియాలజీ, డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా నిర్వహణ డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా (డీఎంఈ) పాథోఫిజియాలజీ నిర్వహణపై డాక్టర్ ప్రభావతి వివరించారు. మయోపియా క్లినిక్ ప్రాముఖ్యత, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మయోపియా ప్రాబల్యం కారణంగా, ప్రత్యేకమైన మయోపియా క్లినిక్‌ల కోసం పెరుగుతున్న అవసరాన్ని డాక్టర్ సృజన తెలిపారు.

మాట్లాడుతున్న రామలింగారెడ్డి

ఆప్టిక్ డిస్క్ ఎడెమా గురించి డాక్టర్ మోహన్ వివరించారు. కంటి కణితులపై డాక్టర్ హారిక ప్రదర్శన అందించారు. ఆమె వివిధ రకాల కంటి కణితులు, వాటి క్లినికల్ ప్రెజెంటేషన్‌లు రోగనిర్ధారణ పద్ధతులను కవర్ చేసింది. రేడియోథెరపీ, కీమోథెరపీ, సర్జికల్ జోక్యాలతో సహా చికిత్సా ఎంపికలలో తాజా పురోగతిని డాక్టర్ హారిక చర్చించారు. సరైన రోగి ఫలితాలను సాధించడానికి కంటి కణితుల సంక్లిష్ట కేసులను నిర్వహించడంలో మల్టీడిసిప్లినరీ సహకారం ప్రాముఖ్యతను కూడా ఆమె తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని నేత్ర వైద్య నిపుణులు, ఆప్టోమెట్రిస్టులు, వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాక్సికాన్ -24 సదస్సులో ఇంటరాక్టివ్ సెషన్‌లు, ప్యానెల్ చర్చలు హాజరైన వారికి వారి క్లినికల్ ప్రాక్టీస్‌ను మెరుగుపరచడానికి ఆచరణాత్మక జ్ఞానం నైపుణ్యాలను అందించడం వంటీ వాటిని చర్చించారు.

స్తంభం తొలగించిన ప్రదేశం

అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగింపు

ప్రజాశక్తి- భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్ కబేళా రోడ్డులోని ఎంకే ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు మధ్యలో ప్రయాణికులకు అడ్డుగా ఉన్న విద్యుత్ శాఖకు చెందిన పోల్‌ను తొలగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఇటీవల స్థానికులు ఈ సమస్యను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించి వెంటనే కార్పొరేషన్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంబంధిత అధికారులు వెంటనే రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ పోల్‌ను తొలగించారు.

ఫిడే రేటింగ్ చెస్ పోటీలు

చెస్ విజేతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్పార్క్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో నగరంలోని స్ప్రింగ్ బోర్డు ప్లే స్కూల్‌లో ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ మంగళవారం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో 1800 ఫిడే రేటింగ్ గల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టోర్నమెంట్ అనంతరం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎన్‌టిఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.రాజీవ్, సీనియర్ చెస్ క్రీడాకారుడు రామమోహనరావు విజేతలకు సర్టిఫికెట్లను, మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా విజేతల వివరాలను స్పార్క్ చెస్ అకాడమి అధినేత తల్లా నరేష్ తెలియచేశారు.

విజేతలు : అండర్ - 9 బాలుర విభాగంలో పి.జస్వంత్, హేరి జైన్ మొదటి రెండు స్థానాలు సాధించగా బాలికల విభాగంలో కె.సౌర్య, పి.లాలిత్యలు విజేతలుగా నిలిచారు. అండర్ -11 విభాగంలో ఎ.శశాంక్, లక్షీమ వినూత్న, నారాయణ రిషిత, తేజ్‌లు విజేతగా నిలిచారు. అండర్ -13 విభాగంలో వి.హేమంత్, శ్రీ లాస్య,చ కె.చిరాగ్, తేజ్ అనూష విజేతలుగా నిలిచారు. అండర్ -15 విభాగంలో ప్రీతమ్ దర్శన్, సాయి దివ్య, ఎ.చరణ్, ఎ.మోక్షశ్రీలు విజేతలుగా నిలిచారు.

ప్రజలందరి ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : 'ప్రజలందరి ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత. ఆరోగ్యం ప్రజల హక్కు కావాలి. పౌరులకు జీవించే హక్కు రాజ్యాంగబద్ధంగా ఎలా ఇవ్వబడిందో అంతకంటే ముఖ్యంగా ఆరోగ్యం ప్రజల హక్కుగా పేర్కొనబడాలి. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజారోగ్య పరిరక్షణకి కృషి చేయాలి' అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం అన్నారు. బి.సి.రాయ్ జయంతిని పురస్కరించుకుని బెంజ్ సర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోంలో సదస్సు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సమరం మాట్లాడుతూ అంటువ్యాధులు, జీవనశైలి వ్యాధులు, పౌష్టికాహార లోపం వల్ల కలిగిన వ్యాధులే కాకుండా వాయు కాలుష్యం, జల కాలుష్యం, శబ్ద కాలుష్యం, ఆహార పదార్థాల కల్తీ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు అనేకం ఉంటున్నాయన్నారు. వీటి వల్ల ఎందరో రకరకాల బాధలకి గురి అవుతున్నారన్నారు. ఈనాటికీ స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా లేకపోవడం వల్ల నీళ్ళ విరోచనాలు వంటి వ్యాధులతో మరణాలు సంభవించడం అందరికీ తెలిసిందే అన్నారు. ఆరోగ్యశ్రీ వల్ల కొంతమేరకు పేదలకి సేవలందుతున్నప్పటికీ ప్రభుత్వం ఆసుపత్రులకి ఇవ్వవలసిన పారితోషికం సరైన సమయంలో ఇవ్వకపోవడంతో అనేక ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలని నిలుపుదల చేసి పేదలని ఇబ్బందులు పాలు చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ విషయంలో క్లినికల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎంతో అవసరం అన్నారు. ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇంతవరకు కేంద్రం తన మొత్తం బడ్జెట్లో వైద్య ఆరోగ్య సేవలకి కేవలం 2శాతమే కేటాయిస్తోందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2.9 శాతమే కేటాయిస్తోందని, ఇవి ప్రజారోగ్య పరిరక్షణకు ఏమాత్రం తోడ్పడవని అన్నారు. కేరళ తన బడ్జెట్లో 8.8శాతం నిధులు కేటాయిస్తోందని అన్నారు. ప్రజారోగ్య రక్షణ ఎంతో ముఖ్యం కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో కనీసం 15 శాతం కేటాయించాలని అన్నారు. సభకు డాక్టర్ మారు అధ్యక్షత వహించారు.

మాట్లాడుతున్న డాక్టర్ సమరం

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా
ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.